క్లుప్తంగా

డీడబ్ల్యూఓ కారాలయంలో నూతన వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న అధికారులు

ఖమ్మంవన్‌టౌన్: కలెక్టరేట్‌లోని జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా సంక్షేమాధికారి టి.సుమ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉద్యోగులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెను కలిసిన వారిలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల రవి, బండి శివరామకృష్ణ, ఎస్ ముత్తయ్య, టి.నర్సింహస్వామి, సత్యవతి, సత్యశీల, సునీత, లక్ష్మి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ విలువలకు నిలువుటద్దం 'బర్ధన్'

ఖమ్మంమయూరిసెంటర్: రాజకీయ విలువలకు నిలువుటద్దంగా నిలిచిన మహోన్నత కమ్యూనిస్టు ఏ.బీ.బర్ధన్ అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు జానిమియా పేర్కొన్నారు. సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి బర్ధన్ ఎనిమిదవ వర్ధంతిని సందర్భంగా మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో బర్ధన్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సీహెచ్.సీతామహాలక్ష్మి, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మీనారాయణ, మహిళా సమాఖ్య జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షురాలు తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

ఖమ్మం వైద్యవిభాగం: వివిధ ప్రాంతాలకు చెందిన మిట్టపల్లి వెంకటేశ్వర్లు, బండారు పద్మావతి, కోమటిరెడ్డి జానమ్మ, డోకుపర్తి వీరభద్రం, ముట్టబోయిన కోటేశ్వరరావు, ఉల్లి సీతారావమ్మ, సుగ్గల రత్తమ్మ, నున్నా రమణ, తూళ్లూరు దుర్గాబాయి మృతి చెందగా వారి నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. సేకరించిన నేత్రాలను మంగళవారం హైదరాబాద్ ఎల్.వీ ప్రసాద్, వాసన్ ఐబ్యాంక్‌లకు పంపినట్లు ఖమ్మం నేత్రనిధి కార్యదర్శి ఆర్. అనంత పద్మనాభం ఒక ప్రకటనలో తెలిపారు.

పరామర్శ



చిన్నారి ఆరోగ్యంపై ఆరా తీస్తున్న వైద్యులు

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెంలో ఇటీవల కుక్కకాటుతో గాయాలైన ఇద్దరు చిన్నారులు బానోత్ వైష్ణవ్‌తేజ్, సూర్యలను మంచుకొండ వైద్యాధికారి బాలకృష్ణ ఆధ్వర్యాన వైద్య బృందం మంగళవారం పరామర్శించి తల్లిదండ్రులతో మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నాక తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు పలు సూచనలు అందించారు. సందర్శించిన వారిలో డాక్టర్ స్వాతి, సీహెచ్‌ఓ రమాదేవి, ఏఎన్‌ఎం మేడా పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సలార్
వినోద	హాయ్ నాన్న
సాయిరాం	డెవిల్
ఆదిత్య	యానిమల్
శ్రీనివాస	సలార్

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	28	బచ్చలికూర	3
వంకాయ	50		10
బెండకాయ	56	పాలకూర	3
పచ్చిమిర్చి	40		20
కాకర	80	చుక్కకూర	3
బోడ కాకర	100		20
బీర	56	తోటకూర	3
దొండ	56		10
పొట్లకాయ	36	గోంగూర	2
చిక్కుడు	120		10
గోరుచిక్కుడు	60	మెంతికూర	2
క్యాబేజీ	24		10
క్యాలీఫ్లవర్	36	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		30
చామగడ్డ	56	పుదీన	1
క్యారెట్	50		20
క్యాప్సికం	80	-ఖమ్మం వ్యవసాయం	

ఖానాపురం కష్టాలు..!

అభివృద్ధికి ఆమడదూరంలో కాలనీ

- అస్తవ్యస్తంగా రోడ్లు, డ్రెయిన్లు
- కనీస మౌలిక వసతులు కూడా కరువే...
- అభివృద్ధి పనుల పేరుతో ఇష్టానుసారంగా తవ్వకాలు
- ఆపై వదిలేస్తున్న వైనం
- అయినా పట్టించుకోని పాలకులు



గొల్లబజారులో అస్తవ్యస్తంగా అంతర్గత రహదారి, డ్రెయిన్

ఖమ్మంఅర్బన్: పేరుకే కాలనీ.. నగరంలో ఉంటే అభివృద్ధి, కనీస మౌలిక సదుపాయాలు ఉంటాయని అనుకుంటాం కానీ నగరం నడిబొడ్డున ఉన్న 7వ డివిజన్ ఖానాపురంలో మాత్రం అభివృద్ధే కానరావడం లేదు. ఏ రోడ్డు చూసినా.. ఏ ముంది గర్వకారణం అన్నట్లుగా చెప్పుకో దగ్గ అభివృద్ధి లేదని నివాసులు పాలకుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఎక్కడ చూసినా అదే పరిస్థితి..

ఖానాపురంలోని ప్రధాన రోడ్డు నుంచి గ్రామంలోని అంతర్గత రహదారుల వరకు డ్రెయినేజీలు సక్రమంగా తయారయ్యాయి. ఫలితంగా రహదారుల పైకి మురుగు నీరు చేరి అస్తవ్యస్తంగా కనిపిస్తోంది. కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసినట్లు చెబుతున్నా.. పాలకులు ఇక్కడ మాత్రం చెల్లవని స్థానికులు మండిపడుతున్నారు. ఇల్లెందు ప్రధాన రోడ్డు నుంచి ఖానాపురం వెళ్లే ప్రధాన లింక్ రోడ్డు కేవలం కిలోమీటర్ మేర డబుల్ రోడ్డు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత నుంచి ఖానాపురం ఊరు ప్రారంభం నుంచి లైటింగ్ జాడ లేదు. డబుల్ రోడ్డు కూడా అరకొరగానే చేశారని గ్రామస్తులు చెబుతున్నారు. ఇక ప్రధాన రోడ్డుకు ఇరువైపులా మిషన్ భగీరథ పైపులైన్ కోసం అంటూ తవ్వకాలు చేసి వదిలేశారు. అసలే ఇరుకు, మూలమలుపుకులకు తోడు తవ్వకాలు చేపట్టడంతో ఎదురుగా వాహనాలు వస్తే తప్పుకోవాలంటే నరకయాతన పడాల్సి వస్తుందని వాపోతున్నారు.

లీకేజీలతో అవస్థలు..

వైఎస్‌ఆర్‌నగర్ కాలనీ, టేకులపల్లి, వైరా రోడ్డుకు రాకపోకలు సాగించేందుకు టేకులపల్లి డబుల్ బెడ్ రూం సముదాయం లింక్ రోడ్డుగా ఉండడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఇలాంటి చోట మాజీ వార్డు సభ్యుడు ఇంటి సమీపాన తాగునీటి పంపును రోడ్డు అంచున ఏర్పాటు చేయగా నిత్యం లీకేజీ అయి రోడ్డు మురుగుమయమవుతోంది. ఇక వర్ష కాలంలో తమ పరిస్థితి చెప్పలేని విధంగా ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ ప్రాంతంపై దృష్టి సారించి అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.



బోరు నీటితో బురదమయమవుతున్న రోడ్డు

రోడ్డంతా మురుగుమయం..



మా కాలనీకి చెందిన మాజీ వార్డు సభ్యుడి ఇంటి సమీపాన రోడ్డుపైన ఉన్న నీళ్ల పంపుతో నిత్యం మురుగుమయంగా కనిపిస్తోంది. నీరు పోయేందుకు సరైన డ్రెయిన్ లేకపోవడంతో సీసీ రోడ్డుపై పారుతోంది. దానికి శాశ్వత పరిష్కారం చేసేలా చర్యలు తీసుకోవాలి.

\- సురేశ్, ఖానాపురం నివాసి

డ్రెయిన్లు లేవు..



ప్రధాన, అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. డ్రెయిన్లు లేక ఎక్కడికక్కడే నీరు నిలువగా.. రోడ్ల సంగతి మరీ దారుణం. ఉన్న రోడ్డును తవ్వి వదిలేయడంతో ఎదురుగా వాహనాలు వస్తే పక్కకు తప్పుకోవాలంటే ఇబ్బందిగా ఉంది. వానాకాలంలో మరింత అవస్థ తప్పదు.

\- ఎం.లక్ష్మీనారాయణ, ఖానాపురం నివాసి

పట్టించుకోవడం లేదు..



గొల్లబజార్ చూస్తే మేము అనుభవిస్తున్న బాధలు అర్థమవుతాయి. వానాకాలం, ఎండాకాలం, శీతాకాలం అనే తేడా లేకుండా నిత్యం రోడ్డుపై మురుగు పారుతుంటుంది. అంతేకాక కాలనీలో రోడ్లు, డ్రెయిన్ల జాడే లేదు. ఇవన్నీ చూస్తుంటే మేం నగరంలోనే ఉన్నామా అని అనిపిస్తోంది.

\- ఎల్.విజయ, గృహిణి, ఖానాపురం

సంక్షేమ పథకాల్లో అర్హులకు ప్రాధాన్యం

- ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



దరఖాస్తులను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంమామిళ్లగూడెం/ఖమ్మంసహకారనగర్: ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల్లో నిరుపేదలు, అర్హులకు ప్రాధాన్యత కల్పించి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి హామీలు అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 27, 28 డివిజన్‌లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో, జమాతే ఇస్లామి హింద్ నగర శాఖ ఆధ్వర్యాన ఖమ్మం అజీజ్‌గల్లీలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల ప్రయోజనాలను ప్రజలకు అందించడంలో అధికారులు, ప్రజా ప్రతినిదులు పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. పథకాల అమలులో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభికి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం చేసుకున్న దరఖాస్తుల్లో నిలువ నీడలేని పేదలను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అభినందన సభలో జమాతే ఇస్లామి హింద్ సంస్థ తన సుదీర్ఘ కాలప్రాయం మతం కోసం, ప్రజల కోసం చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అదే విధంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరంలోని 42వ డివిజన్ బీకే బజార్‌లోని ప్రాథమిక పాఠశాలలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు దొడ్డా నగేశ్, గజ్జెల లక్ష్మీవెంకన్న, కమర్తపు మురళి, పాకాలపాటి విజయనిర్మల, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో పాటు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహమ్మద్ జావీద్, సాధు రమేష్‌రెడ్డి, జైనుల్ పాషా, అబ్దుల్ సమీ, అబ్దుల్ మల్లిక్, అబ్రార్ అలీ, షేక్.రఫీ, అంబటి రవికుమార్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలకు ప్రత్యేక పూజలు

కామేపల్లి: అయోధ్య అక్షింతలను మండలంలోని పండితాపురం, కొమ్మినేపల్లి గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ఇంటింటా పంపిణీ చేశారు. ముందుగా స్థానిక శ్రీ రామాలయంలో వేద పండితులు గణపతిబొట్ల మధుసూదన్‌శర్మ ఆధ్వర్యాన మంత్రోచ్ఛరణాల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, మూడ్ కృష్ణప్రసాద్‌నాయక్, కొమ్మినేని శ్రీనివాసరావు, చందర్‌రావు, దమ్మలపాటి నాగేశ్వరరావు, సామినేని శ్రీను, బానోత్ భీముడు, శంకర్, వడ్డె వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బూడిదంపాడులో ఇంటింటికీ అక్షింతలు..



అక్షింతలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడులో అయోధ్య రామమందిరం నుంచి తీసుకొచ్చిన రాములవారి అక్షింతలను మంగళవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. తొలుత దేవాలయానికి అందించిన అక్షింతలను దేవాలయ కమిటీల ఆధ్వర్యాన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన తుమ్మల పల్లి నరిసింహారావు, కేలోత్ రత్నం, బాషా, భద్రు, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్‌లు

ఖమ్మం మామిళ్లగూడెం: జిల్లా ముదిరాజ్ వ్యవస్థాపకుడు కాసబోయిన అనంత రాములు ముదిరాజ్, డాక్టర్ పిట్టల నాగేశ్వరావు ముదిరాజ్‌ల ఆధ్వర్యాన సంఘ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజులంతా ఐక్యంగా ఉండి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫలాలు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన భవాని ముదిరాజ్, పిట్టల కల్పన ముదిరాజ్, పర్వత సైదులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో దరఖాస్తుల వెల్లువ

కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం పేరిట ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల కోసం మంగళవారం ప్రజలు బారులుదీరారు. ఆయా కేంద్రాల వద్ద ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవడంతో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. తొలుత ఆయా గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించి ప్రజాపాలన ఉద్దేశం, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు.

\- సాక్షి నెట్‌వర్క్



రఘునాథపాలెం: గణేశ్వరంలో రశీదు అందిస్తున్న సర్పంచ్, ఎంపీడీఓ



ఖమ్మంమయూరిసెంటర్: దరఖాస్తులను పరిశీలిస్తున్న మేయర్ పునుకొల్లు నీరజ



కూసుమంచి: పెరికసింగారంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



నేలకొండపల్లి: మోటాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ అరుణబాయి



ప్రజా పాలనపై సభలో మాట్లాడుతున్న ఎంపీటీసీ యరగర్ల హనుమంతురావు



రఘునాథపాలెంలో దరఖాస్తులు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్

ప్రజల వద్దకు పాలనే ప్రభుత్వ ధ్యేయం

- అవినీతికి తావులేకుండా ప్రజా పాలన
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మంరూరల్: మంగళగూడెంలో మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తిరుమలాయపాలెం: మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఐకేపీ ఉద్యోగులు

ఖమ్మంరూరల్/కూసుమంచి/తిరుమలాయపాలెం/నేలకొండపల్లి: ప్రజల వద్దకు పాలన అందించాలనే ధ్యేయంతో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను వంద శాతం అమలు చేసేలా కార్యాచరణ రూపొందించామని, ప్రజల వద్దకే వెళ్లి వారి గోసను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజాపాలనతో అధికారులను పంపిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం ముత్యాలగూడెం, ఖమ్మంరూరల్ మండలం మన్నెగూడెం, మంగళగూడెం, నేలకొండపల్లి మండలం మంగాపురంతండా, తిరుమలాయపాలెంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో మంత్రి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలుచేసి చూపుతామని, ఇందులో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల ఊబిలో నెట్టిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారని అన్నారు. ప్రజలు అవసరాల తీర్చకుండా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా గత ప్రభుత్వం ఉన్న భవనాలను కూల్చి వందల కోట్లు ఖర్చుపెట్టి కొత్త భవనాలను నిర్మించిందని, ఇదే తాము సృష్టించిన సంపద అని చెప్పకోవడం సిగ్గుచేటని మంత్రి అన్నారు. గత పదేళ్లుగా స్వరాష్ట్రంలో ప్రజలు కళలు నెరవేరలేదని పేర్కొన్నారు. ఎన్ని ఆర్థిక అవాంతరాలు ఉన్నా ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకుంటామని, ప్రజలు ఎక్కడా ఇబ్బంది పడకూడదని గ్రామాల్లోకే పాలన తెచ్చామన్నారు. అధికారులు గతంలో తప్పులు చేస్తే సరిచేసుకోవాలని, లేదంటే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాపాలనలో మీరిచ్చే ప్రతీ అప్లికేషన్‌ను కూడా కంప్యూటరైజ్ చేస్తామని, ప్రజలకు ఏ ఇబ్బందులు లేకుండా ప్రజల గుమ్మం ముందుకే పథకాలు తెస్తున్నట్లు పేర్కొన్నారు. నేలకొండపల్లిలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన కేక్‌ను మంత్రి కట్ చేయగా.. గజమాలతో పొంగులేటిని ఘనంగా సన్మానించారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే అధికారిక నివాసం (క్యాంపు కార్యాలయాన్ని) సందర్శించారు. రూరల్ మండలంలోని మద్దులపల్లి మార్కెట్ యార్డు నిర్మాణ పనులు, నర్సింగ్ కళాశాల పనులు, జేఎన్‌టీయూ కళాశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మార్కెట్ పనులపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేస్తూ సీరియస్ అయ్యారు. ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం అవినీతికి పాల్పడిన సొమ్మును రికవరీ చేయాలని ఆదేశించారు. మార్కెట్ పరిసర ప్రాంతాల్లో రైతుల భూములు సర్వే చేసి వెంటనే వారి సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్ బీవీ. రామకృష్ణను ఆదేశించారు. కాగా, ప్రజాపాలన వద్దకు వచ్చిన పొంగులేటిని ఐకేపీ ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతులు అందజేశారు. కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ... జిల్లాలో 2.08 లక్షల గృహాలు ఉండగా ఇప్పటి వరకు జరిగిన ప్రజాపాలన గ్రామసభల ద్వారా 1.85 లక్షల దరఖాస్తులను స్వీకరించామన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం లేకున్నా, రేషన్ కార్డు లేకున్నా దరఖాస్తు చేసుకోవచ్చుని, ఒకవేళ ఇప్పటికే సంక్షేమ పథకాలు లబ్ధిపొందుతున్న వారు తిరిగి దరఖాస్తు చేయరాదని చెప్పారు. సంక్షేమ పథకాలు ప్రజల దగ్గరకు తీసుకవెళ్లేందుకే ప్రజాపాలన నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, జెడ్పీ సీఈఓ అప్పారావు, ప్రజాపాలన ప్రత్యేకాధికారులు రాజేశ్వరీ, శ్రీలత, జ్యోతి, జేడీఏ విజయనిర్మల, ఎంపీడీఓలు జమలారెడ్డి, రవీందర్‌రెడ్డి, రమాదేవి, శ్రీనివాసరావు, ఎంపీపీలు మంగీలాల్, వజ్జా రమ్య, తహసీల్దార్లు రాంప్రసాద్, సంపత్‌కుమార్, బీవీ. రామకృష్ణ, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, నాయకులు కన్నేటి వెంకన్న, నర్సింహారావు, కొప్పుల చంద్రశేఖర్, భూక్యా నర్సింహ, చిలకబత్తిన రామారావు, కొమ్ము శ్రీను, స్వామి, వెంకటేశ్, బండ్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరావు, శాఖమూరి రమేష్, భద్రయ్య, కొడాలి గోవిందరావు, బొల్లికొండ వెంకన్న, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్, టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన రూపొందించిన 2024 క్యాలెండర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పర్సా రమేష్‌గౌడ్, నాయకులు సత్యనారాయణ, మువ్వా శ్రీనివాసరావు, వి.వెంకటరామారావు, ప్రమోద్‌కుమార్, కృష్ణలీలా, మాధవి, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడిన ప్రతీ కార్యకర్తకు పార్టీలో గుర్తింపు

ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



సాతానిగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కామేపల్లి: ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లెందు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీ అందించి చరిత్ర సృష్టించామని, ఇది కాంగ్రెస్ కార్యకర్తల విజయమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. మంగళవారం ముచ్చర్లలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య అభినందన సభలో, పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యంతోనే ఇంటింటా సౌభాగ్యం వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలను అందించి తీరుతామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇల్లెందు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కష్టపడి పని చేసిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, కష్టపడిన వారికే పదవులు వస్తాయన్నారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామ శాఖల ఆధ్వర్యాన ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. కెప్టెన్‌బంజర కాంగ్రెస్ నాయకుడు ఆరెం రవి గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. పలు గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్, ఇల్లెందు మున్సిపాలిటీ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, తోటకూరి శివయ్య, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, దమ్మలపాటి సత్యనారాయణ, తహసీల్దార్ సుధాకర్, సీఐ తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ విజయభాస్కరరెడ్డి, ఏఓ తారాదేవి, ఏపీఓ శ్రీరాణి, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, లతాదేవి, నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, షేక్ ఫత్తేమహ్మద్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ..

టీఎస్‌యూటీఎఫ్ 2024 క్యాలెండర్‌ను ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం ముచ్చర్ల గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ హక్కుల సాధనలో, ఉద్యమాల నేపథ్యంతో హక్కుల పోరాటాల స్ఫూర్తితో ఉద్యమించే ఉపాధ్యాయ సంఘం టీఎస్‌యూటీఎఫ్ అన్నారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వట్టికొండ శ్రీనివాసరావు, నరసింహారావు, నల్లమోతు శ్రీనివాస్, వెంకటేశ్వరస్వామి, కృష్ణ, నరేష్, సుల్తానా ,ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న కనకయ్య

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

కూసుమంచి: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంలను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ డిమాండ్ చేశారు. మంగళవారం కూసుమంచిలోని జేవీఆర్ కళాశాలలో నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు రూ.5,135 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ బకాయిలు విడుదల కావాల్సి ఉందన్నారు. నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం దృష్టి సారించి పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోకినపల్లి శరన్ తదితరులు పాల్గొన్నారు.